## తెలంగాణ విలీన వేడుకల్లో టిడిపి నేత గౌరి శంకర్‌యాదవ్

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ విలీన దినత్సోవాన్ని పురస్కరించుకొని మంగళవారం సికింద్రాబాద్ క్లాక్‌టవర్ అమర వీరుల స్థూపం వద్ద టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ కార్యదర్శి బి.గౌరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో అమర వీరులకు నివాళులర్పించి వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీ.ఎన్.నరహరి, ఎం.రాజు, ఎస్.కె.బాబు, నాందేవ , నర్సింగ్‌రావ్, శంకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవలో భాగస్వాములు కావాలి

## -సిఈఓ మధుకర్ నాయక్




కంటోన్మెంట్‌లో స్వచ్ఛతాహి సేవాలో ప్రసంగిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్ తదితరులు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛతాహి సేవా 2024లో భాగంగా మంగళవారం కంటోన్మెంట్ బోర్డు వర్క్‌షాప్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బోర్డు సిఈఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్సీ, శానిటరీ సూపరింటెంట్ ఎం.దేవేందర్, డాక్టర్ రామక్రిష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

## అడ్డగుట్ట తనిష్కను సత్కరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



అడ్డగుట్టకు చెందిన పల్లపు తనిష్కను అభినందిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు

**అడ్డగుట్ట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** భారత రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల డ్రాయింగ్ అండ్ పేయింటింగ్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించగా అడ్డగుట్ట వడ్డెర బస్తీకి చెందిన పల్లపు మహేశ్‌కుమార్తె తనిష్క 2వ స్థానం కైవసం చేసుకోగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనిష్కకు ప్రశంసపత్రం,జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి,వెంకట్ రెడ్డి, రైల్వే జిఎం అరుణ్ జైన్, కార్పోరేటర్లు కొంతం దీపిక, చిర సుచిత్రలు పాల్గొన్నారు.

## పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** నిత్యావసర ధరలు అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోయి, సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్నాయని, తక్షణమే ప్రభుత్వం ధరలను నియంత్రించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థాన సాయుధ పోరాటం ప్రపంచ పోరాటాలకు ఆద్యమైందని, అటువంటి పోరాటాన్ని వక్రీకరించి, ప్రజాపాలనీ దినోత్సవం అంటూ హడావిడి చేస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. అధిక ధరలతో సామాన్యుల జీవితాలు ఛిత్రమైపోతూ ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. ఆంధ్రా ముఖ్యమంత్రిఇ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకంతో ఇచ్చిన హామీలకు శ్రీకారం చుట్టి వికలాంగులకు పెన్షన్ నాలుగు వేలు చేస్తే, మన ముఖ్యమంత్రి కనీసం పెన్షన్‌లు కూడా ఇవ్వటం లేదని ధ్వజమెత్తారు. ఒకరోజు ఋణమాఫీ, ఒకరోజు హైడ్రా అంటూ ఎప్పటి కప్పుడు ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని, లేదంటే ప్రజాగ్రహం చవిచూడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత స్ఫూర్తితో ఐక్యంగా ముందుకు సాగాలి

## -ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జాతీ జెండాని ఎగరవేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్‌పి కాలనీ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** జాతీయ సమైక్యత స్ఫూర్తితో జాతి సమగ్రతను కాపాడుతూ అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లిలో ఆయన జాతీ జెండాని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంగా అవతరించి అన్ని రంగాలోన్ల అద్భుతమైన అభివృద్ధిని సాధిస్తూ కొద్దికాలంలోనే దేశంలోని అగ్రగామి రాష్ట్రంగా నిలిచిందని, జాతీయ సమైక్యత దినోత్సవ స్ఫూర్తితో జాతి సమగ్రతను నిలబెట్టుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం




తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి

**జీడిమెట్ల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిన చోట కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటును నిరసిస్తూ మంగళవారం సుభాష్ నగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్‌తో పాటు తెలంగాణ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.



గణేష్ రథోత్సవ వేడుకల్లో పూజలు చేస్తున్న కొంతం దీపిక



బోయిన్‌పల్లి,బాపూజీ నగర్‌లలో బొజ్జ గణపయ్యకు పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు



6వ వార్డులో పేదలకు అన్నదానం చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, మాజీ ఎమ్మెల్సీ ఎకనుకుల జనార్ధన్ రెడ్డి



గాయత్రినగర్ ఉత్సవ కమిటి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.2లక్షల లడ్డును కైవసం చేసుకున్న జగదీష్ గుప్త.



శ్రీవివేకానందనగర్ సంక్షేమ సంఘం, ఈ టీమ్ అడ్డు వేలంపాటలో రూ.4,66,116లకు కైవసం చేసుకున్న సిమ్మశణ్ముఖరావు, వానవాసు, ప్రభాకర్.



వినాయ యూత్ అసోసియేషన్ నిజాంపేట్ ఓల్డ్ విలేజ్ గ్రామ పంచాయితీ ఆఫీస్ వద్ద వేలం పాటలో రూ.5,20,000లకు లడ్డును సొంతం చేసుకున్న కొలన్ భద్రారెడ్డి



మార్కండేయ నగర్ నవోదయ యూత్ ,ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు లక్ష 3వేలకు శిరాందాస్ నరేందర్ కైవసం చేసుకున్న దృశ్యం



శోభాయాత్రలో పాల్గొన్న భాగ్యనగర్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎ.వినయకుమార్

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

## పాతబస్తీలో కన్నుల పండువగా శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర

**-నిమజ్జనం సందర్బంగా పాతనగరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు**

**-చార్మినార్ వద్ద వేదిక ఏర్పాటు చేసి నిమజ్జనానికి స్వాగతం పలికిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి**

**చార్మినార్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర కన్నుల పండువగా కొనసాగుతుంది. పాతబస్తీలో చార్మినార్, అలియాబాద్, ఛత్రినాక, ఉప్పుగూడ, లాల్‌దర్వాజ, కందికల్ గేట్, పురానాపూల్, శాలిబండ, గౌలిపుర, శివాజీనగర్, శివగంగానగర్, మీరాలంమండి, దూద్‌బౌలి, ఫ్రాన్సీ బజార్, కోకరివాడి, షక్కర్‌కోట, పార్దివాడతో పాటు పలు ప్రాంతాలలో ప్రతిష్టించిన శ్రీ గణేష్ విగ్రహాలకు పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జనానికి తరలించారు. శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్రను పాతబస్తీలోని రహదారులకు రెండు వైపుల భక్తులు నిలబడి తిలకించటారు. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలు దాటిన తర్వాత కూడ పాబస్తీ నుంచి విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్తున్నాయి. జిహెచ్ఎంసి, విద్యుత్, రెవెన్యూ, వాటర్ వర్క్స్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దక్షిణ మండలం పోలీసులు పాతబస్తీలోని అన్ని ప్రాంతాలలో కట్టుదిటమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ పాతబస్తీలో పర్యటించి నిమజ్జనం ఏర్పాట్లు, బందోబస్తును పరిశీలించారు. టిజిఎస్ పిడిసిఎల్ సౌత్‌జోన్ ఎస్ఈ సోమిరెడ్డి, చార్మినార్ డివిజనల్ ఇంజనీరు లింగయ్యగౌడ్‌లో పాతబస్తీలోని పలు ప్రాంతాలను సందర్శించి విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండ తగు చర్యలు తీసుకున్నారు. రహదారులలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. చార్మినర్ వద్ద ఏర్పాటు చేసిన వేధిక నుంచి గణనాధులకు స్వాగతం పాతబస్తీ నుంచి వేలాది విగ్రహాలు మంగళవారం ట్యాంక్‌బండ్‌కు నిమజ్జనానికి తరలి వెళ్లాయి. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చార్మినార్ వద్దవేదికను ఏర్పాటు చేసి నిమజ్జనానికి తరలి వెళ్లిన శ్రీ గణేష్ విగ్రహాలకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పాతబస్తీలోని నాలుగు వైపుల నుంచి విగ్రహాలు చార్మినార్ వద్ద కలిసాయి. కాగా చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక నుంచి కేంద్రమంత్రి బండి సంజయ్, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ, శ్రీ స్వామి జి దీపాంకర్ మహరాజ్, బిహెచ్‌పి ప్రతినిధి రామరాజు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవ రెడ్డి, కార్యదర్శి శశిధర్‌తో పాటు పాతబస్తీకి చెందిన గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, బిజెపి నాయకులు చేతన్ సూరితో పాటు పలువురు చార్మినార్ మీదుగా నిమజ్జనానికి తరలి వెళ్లిన శ్రీ గణేష్ విగ్రహాలకు స్వాగతం పలికారు.

## సిఎం రేవంత్ మనువడు నిమజన ఊరేగింపు ముందు తీన్‌మార్ స్టెప్‌లు..

### ముసిముసిగా నవ్వుకున్న సిఎం

**పంజగుట్ట, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** సీయం రేవంత్‌రెడ్డి మనువడు రేయాన్ష్ రెడ్డి గణేష్ నిమజ్జనం ఊరేగింపు వాహనం ముందు తీన్‌మార్ స్టెప్‌లు వేసి అందరినీ అలరించాడు. మనువడి స్టెప్‌లకు తాత రేవంత్‌రెడ్డి ముసిముసిగా నవ్వుతూ కనిపించాడు. డప్పుల హోరుకు రేయాన్ష్ వేస్తున్న డాన్స్‌ను సీయం నవ్వుతూ పక్కవవారితో మనవడి గురించి చెబుతూ ఎంజాయ్ చేశారు. జూబ్లీహిల్స్‌లోని సీయం నివాసంలో ఏర్పాటు చేసిన గణనాథుడు 11 రోజుల పాటు పూజలందుకుని సోమవారం రాత్రి భారీ ఊరేగింపు మధ్య కన్నుల పండుగగా సాగిన శోభాయాత్రలో గంగమ్మ ఒడికి చేరారు.

## సంపూర్ణ నిమిజ్జనం చూసి ఆనందబాష్పాలు : శిల్పి రాజేంద్రన్

**పంజగుట్ట, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త):** నేను మహా గణపతి నిమజ్జన సమయంలో అక్కడ ఉండను.. ఖైరతాబాద్ గణపతి నిమజ్జన సమయంలో అక్కడ ఉండబుద్ధికాదు.. వినాయకుడిని వాహనంపై ఎక్కించగానే నేను అక్కడ నుంచి వెళ్ళిపోతాను అంటూ ఖైరతాబాద్ మహా గణపతి రూప శిల్పి రాజేంద్రన్ వ్యాఖ్యానించారు. ఈసారి కూడా అలాగే వెళ్ళిపోయాను టెలివిజన్‌లో మహా గణపతి సంపూర్ణ నిమజ్జనం చూసి తనకు తెలియకుండానే కళ్ళవెంట నీళ్ళు వచ్చాయి..బహుశా అవి ఆనందభాష్పాలేమో అంటూ ఆయన ఉద్వేగానికి గురయ్యారు. వినాయకుడి నిమజ్జన సమయంలో ఆపరేటర్లు ఎంతో పవిత్రంగా, స్లోగా, ఏమాత్రం తొందరపాటు లేకుండా నిమజ్జనం చేయడం అద్భుతం అని ఆయన కొనియాడారు.

## ముస్లిం సోదరుల కృషి అభినందనీయం : రంగరాజన్

### -రాజేంద్రనగర్ మసీదులో రక్తదానం శిబిరం



**అత్తాపూర్ సెప్టెంబరు17,ప్రభాతవార్త :** మత సామరస్యం వెల్లివిరిసింది. సర్వమత సమానత్వంపై సానుకూల సందేశాన్ని పంపింది. సర్వమత సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పు హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా రాజేంద్రనగర్‌లోని మసీదు ఈ మహమ్మద్ హుస్నేన్ వద్ద ఈ రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి చిల్కూరు బాలజీ ఆలయ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన ఆలయ సిబ్బందితో కలిసి వచ్చారు. ఈ శిబిరంలో హిందూ,ముస్లింలు రక్తదానం చేశారు. రాష్ట్ర ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తాన్ని సమీకరించేందుకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిల్కూరు బాలజీ ప్రధాన ఆలయ అర్చకులు రంగరాజన్ మాట్లాడుతూ...ముస్లిం సోదరుల కృషి అభినందనీయమని రక్తదానం ఎంతో మంది జీవితాలను రక్షిస్తుందన్నారు. అత్యున్నత మానవీయ విలువలు, దయను బోధించిన ఇస్లాం ప్రవక్త జన్మదినోత్సవం కంటే గొప్ప ఏది ఉండదన్నారు. ఈ శిబిరంలో హిందువులు కూడా ముందుకు వచ్చి రక్తదారం చేయడం సంతోషదాయం అన్నారు. అనంతరం ముజ్తబా హసన్ అస్కారీ మాట్లాడుతూ...గత పదేళ్లుగా ఈ క్యాన్సర్ ఆసుపత్రితో కలిసి పనిచేస్తున్నామన్నారు. చైల్డ్ క్యాన్సర్ రోగుల కోసం కనీసం 200 యూనిట్ల రక్తాన్ని దానం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## గణనాథుని లడ్డు దక్కించుకున్న బాబు రావు



**అత్తాపూర్ సెప్టెంబరు17,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్‌పూర్ శ్రీకృష్ణ కాలనీ గణేష్ మండపంలో ప్రతిష్టించిన గణనాథుని లడ్డును బుడిగెల బాబు రావు కైవసం చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుని మండప నిర్వాహకులు ఆదివారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా సాయంత్రం మండప ఆవరణలో నిర్వహించిన పూజ కార్యక్రమం అనంతరం లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో కాలని నివాసులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు. 55 వేల రూపాయలకు బాబు రావు లడ్డును సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల నిర్వాహకులు ఘనంగా సన్మానించి లడ్డును అందజేశారు. అనంతరం కలశంను వేలం వేయగా బస్తిలోని భక్తుడు రమేష్ 15వేల రూపాయలు వేలం పాట పాడి దక్కించుకున్నారు. అనంతరం గణనాథుని నిమజ్జన ఊరేగింపును నిర్వహించారు. భక్తిగీతాలు పాడుతూ నృత్యాలు చేస్తూ భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. రాజేంద్రనగర్ పత్తికుంటలో గణనాథుని నిమజ్జనం చేశారు.

## తెలంగాణ తల్లిని అవమానపరిచిన సిఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే బుద్ధిచెబుతారు : ఎమ్మెల్యే వివేకానంద



తెలంగాణ తల్లికి పాలభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద

**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ మెప్పు కోసం తెలంగాణ తల్లిని అవమానపరిచిన సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ ప్రజలే బుద్ధిచెబుతారని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు మంగళవారం 126 జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్టాప్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ సచివాలయం ఎదురుగా గత ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం కేటాయించిన స్థలంలో ప్రభుత్వం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ అమరుల త్యాగాలను, తెలంగాణ ప్రజలను అవమానించడమేనని, రాజకీయ లబ్ధి కోసం సోనియాగాంధీ మెప్పుకోసం ముఖ్యమంత్రి ఇలాంటి పనులు చేపట్టి తెలంగాణ సమాజాన్ని అవమానిచండాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే సీఎం రేవంత్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు పాపిరెడ్డి, మల్లేష్‌గౌడ్, సురేష్, జైహింద్, మెట్ల శ్రీను, పాపులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అభ్యుదయ కళారంజని జానపద ఆటపాటలు

### కళాకారులను అభినందించిన కేంద్రమంత్రి బండిసంజయ్



జానపద నృత్యం చేస్తున్న కళాకారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 17,ప్రభాతవార్త:** రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు సైదాబాద్ శ్రద్దాబాద్ ప్రాంతంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమంలో మెకిరాల ఉద్రాసీన్ అభ్యుదయ కళారంజని జానపద బృందం ఆటపాటలతో అలరించింది. మంగళవారం శ్రద్దాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్రమంత్రి బండిసంజయ్ హాజరై వేడుకలను వీక్షించారు. ఈసందర్భంగా అభ్యుదయ కళారంజని కళాకారులు ఉద్రా సిన్, మల్ల అనిల్‌కుమార్, జవాజి ప్రవీణ్, రాము, సుష్మీతా, సైదా, నాగమణి, గిరిగిరే, రాజు, రఘుపతి, హమీద్‌లను కేంద్రమంత్రి అభినదించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ సమితి చైర్మన్ డి.గౌరీ శంకర్, గౌరవ అధ్యక్షులు జగన్నాథం, బర్ల శ్రావణ్‌కుమార్, గట్ల సుదర్శన్, వైస్ చైర్మన్ రాచూరి మల్లేశం, ప్రధాన కార్యదర్శి గుర్రం జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వాఖ్యలు తగవు

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వాఖ్యలు చేస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్‌కు తగిన గుణపాఠం తప్పదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ హెచ్చరించారు. గత వారం రోజులుగా కాంగ్రెస్ నాయకత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై స్థానిక శాసనసభ్యులు చేస్తున్న అనుచితవాఖ్యలు ఇలాగేకొనసాగితే నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. స్థాయి మరిచి మాట్లాడుతున్న వివేకానంద్ గతంలో పార్టీఫిరాయించడమే కాకుండా పార్టీఫిరాయింపులపై విమర్శలు చేసేహక్కు ఎవరిచ్చారని ఆయన ప్రశ్నించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ నేతలు పార్సిగుట్టలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ నాయకురాలు మేకల కీర్త అర్షకిరణ్ ఆధ్వర్యంలో వారాసిగూడలోని వృద్దుల ఆశ్రమంలో కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. పండ్లు, జ్యూస్ అందజేశారు.

## పద్మానగర్ ఫేజ్-2లో ఘనంగా గణపతి ఉత్సవ వేడుకలు: దేవరకొండ శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త** కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మానగర్-2లో గణేష్ ఉత్సవ వేడకలు, నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సంక్షేమసంఘ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గణేష్‌ఉత్సవాలు నిర్వహించడమే కాక రాబోయే అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు కూడా ఇదేస్ఫూర్తితో విజయవంతం చేయాలని ఆయన కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు, చుట్టుపక్కల కాలనీల భక్తులకు విజ్ఞప్తిచేశారు. కానలీలో సుదీర్ఘ కాలంగా వాయిదాకు గురవుతున్న పలు పనులను త్వరలో కొత్తకార్యవర్గ నాయకత్వంలో పూర్తిచేసి చూపుతామని ఆయన హామీఇచ్చారు.

## గండిపేట్ మండలంలో రూ.లక్షలు పలికిన గణపయ్య లడ్డూలు



ఖానాపూర్‌లో రూ.7.లక్షల 50.వేలకు లడ్డూను కైవసం చేసుకున్న మహేందర్‌రెడ్డి దృశ్యం.

**నార్సింగి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** గండిపేట్ మండలంలోని గణపయ్యల లడ్డూలు రూ.లక్షల్లో పలికాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఏకదంతుడి భక్తులు పోటాపోటీగా లడ్డూ వేలం పాటలో పాల్గొని కైవసం చేసుకున్నారు. మణికొండలోని అల్కాపురిలో గణపతి లడ్డూను సురేష్ రూ.16.లక్షలకు, ఖానాపూర్‌లో మన్నె వినోద్, నవీన్‌లు 16.కేజీల లడ్డూను రూ.4లక్షల 50.వేలకు, వివేకానంద యూత్ అసోసియేషన్ లడ్డూను మహేందర్‌రెడ్డి రూ.7లక్షల 50.వేలకు, నెక్నాంపూర్‌లో నీలేష్ కుమార్ దూబే రూ.4.లక్షల 50.వేలకు, అల్కాపురి టౌన్‌షిప్ పార్కు లడ్డూను రూ.6లక్షలకు కస్తూరి రాములు, గంధంగూడ శ్రీనివాస్ నగర్ కాలనీలో విష్ణుమూర్తి రూ.లక్షా 11.వేలకు, పంచవటి కాలనీలో దిలీప్‌రెడ్డి9,99,999, హారిక రవి కుమార్ రూ.3,33,000, మహి రూ.3,14,000, పద్మ రూ.1,62,000లకు లడ్డూలను దక్కించుకొని ఆనందపరవశులవుతున్నారు. ఇలా రూ.5.వేల నుంచి మొదలు కొని కోటి 87.లక్షల వరకు వినాయకుడి లడ్డూలను భక్తులు దక్కించుకున్నారు.

## కన్నుల పండువగా గణేష్ నిమజ్జనం శోభాయాత్ర



కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు,మండపాల నిర్వాహకులు

**చార్మినార్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో మంగళవారం శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర అత్యంత వైభవంగా జరిగింది .నియోజకవర్గంలోని దూద్‌బౌలి, మురళీ నగర్, అలియాబాద్‌తో పాటు పలు ప్రాంతాలలో ప్రతిష్టించిన శ్రీ వినాయక విగ్రహాలకు పూజలు నిర్వహించినిమజ్జనానికి తరలించారు. చార్మినార్, మదీనా, అఫ్జల్‌గంజ్ ప్రాంతాలు మీదుగా నిమజ్జనం ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. శోభాయాత్రలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గణేష్ నిమజ్జనం శోభాయాత్రకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.

## ఘనంగా ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవం

**అల్వాల్, సెప్టెంబరు 17 ప్రభాతవార్త:** అల్వాల్‌లో ప్రభుత్వ ప్రజా పాలన దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. గోల్నాక అల్వాల్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద మల్కాజిగిరి పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో ప్రజా పాలను సాగుతోందని మైనంపల్లి తెలిపారు. ప్రభుత్వ చర్యలు కారణంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జితేందర్‌నాధ్ నేతలు అశోక్ రెడ్డి, భాస్కర్, లక్ష్మీకాంత్ రెడ్డి, శ్రీశైలం, సూర్యకిరణ్, సంజీవ, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరించిన మైనంపల్లి

## హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఆదిభట్ల సెప్టెంబరు17,ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని శేరిగూడ గ్రామంలో హనుమాన్ యూత్ అసోసియేషన్ గణేష్ వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి అతిథులుగా హాజరైన బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, శేరిగూడ కౌన్సిలర్ అల్వాల వెంకట్ రెడ్డిలను అసోసియేషన్ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టం యాదయ్య, గొట్టం కృష్ణ, శ్రీశైలం, గ్రామస్థులు, హనుమాన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మ ఆకలి తీరిస్తే చెట్లు నీడనిస్తాయి

**-అప్పారెడ్డి గూడలో మొక్కలు నాటిన మాజీ ప్రజాప్రతినిధులు**



**నందిగామ సెప్టెంబరు17,ప్రభాతవార్త :** అమ్మ ఆకలి తీరిస్తే చెట్లు నీడనిస్తాయని నందిగామ మండలం అప్పారెడ్డి గూడ మాజీ ఉప సర్పంచ్ ఎం సీతారాములు అన్నారు. మంగళవారం ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.... మానవాళి అవసరాల కారణంగా పర్యావరణం దెబ్బతింటుందని ,భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్రాణవాయును ఇచ్చే మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ సీతారాములు, మాజీ వార్డు సభ్యులు సురేష్, ప్రభాకర్, రవి, ప్రతాప్, సత్యనారాయణ గౌడ్, చేగూరు యాదయ్య గౌడ్, చిన్నంతర గారి ప్రభు, లక్ష్మయ్య, ఆశావర్కర్ నవనీత, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు స్వచ్ఛత హీ సేవలో పాల్గొనాలి : చైర్మన్



పోచారం మున్సిపల్‌లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొని చీపుర్లు చేతబూని రోడ్లు ఊడ్చుతున్న మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్‌లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం చైర్మన్‌తో సహా నాయకులు, అధికారులు చీపుర్లు చేతబూని రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. తమ ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలు సహకరించాలని కోరారు. తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్తబండిలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కమిషనర్ వీరారెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రి ధనలక్ష్మికాశయ్య, కో ఆప్షన్ సభ్యులు అక్రం అలీ, మేనేజర్ అంజన్ రెడ్డి, ఏఈ. మహిపాల్, శానిటర్ ఇన్‌స్పెక్టర్ వాణి, నాయకులు సామల బుచ్చిరెడ్డి, ఎ. బాల్‌రెడ్డి, బైర ఐలయ్య, మోటుపల్లి శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడికి ఎమ్మెల్యే వీర్లపల్లి ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు.

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 17, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీ శివమారుతి అయ్యప్ప స్వామి దేవాలయంలో నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వాదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు తదితర కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, విజయ్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ వాయువుల వెనుక కమ్యూనిస్టుల త్యాగం



**తాండూరు టౌన్ సెప్టెంబరు17,ప్రభాతవార్త :**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టు వీరుల రక్త తర్పనతో తెలంగాణ వీలినం అయిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, బుగ్గప్ప అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో డాక్టర్. బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేడు తెలంగాణ సమాజం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువుల వెనుక వేలాది మంది కమ్యూనిస్టుల త్యాగం దాగి ఉందని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం సాగిన మహోన్నత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి సయ్యద్, సురేష్ ,రాజు, చంద్రప్ప, లాలప్ప, శేఖర్, మల్లప్ప, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల 66వేలకు లడ్డూ కైవసం చేసుకున్న గోవర్ధన్‌రెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** షాబాద్ మండలం పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో గణపతి వేలం పాటలో లడ్డూ అమీర్‌పేట్ గోవర్ధన్‌రెడ్డి రూ. 2లక్షల66వేలకు వరుసగా రెండవసారి కైవలం చేసుకోవడం జరిగింది. అలాగే పండ్లు ఎరుకలు దశరథ రూ. 22వేలకు తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో భజన భక్తులు పరిగి గణేష్‌గౌడ్, మల్లారెడ్డిగూడ మాజీ ఉపసర్పంచ్ రంగం శ్రీనివాస్, రాపోల్ నర్సింలు, సత్య నారాయణ, విక్రమ్‌రెడ్డి, రాఘవరెడ్డి, సంజీవ, గడ్డమిది సత్యనారాయణ, మాధవరెడ్డి, ఆంజనేయులు, శివ, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కూతురు గోపాల్, నారాయణ, మాణిక్యం, వెంకటయ్య, శేఖర్‌గౌడ్, రమేష్, బాలరాజ్, రాజలింగం, శ్రీకాంత్ ఉన్నారు.



షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల దృశ్యం



తహసీల్దార్ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న అధికారులు, తదితరులు.



మోత్కుపల్లి గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి మసియోద్దిన్,



డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయంలో జెండావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ



ఆర్యసమాజ్ భవనంలో జెండావిష్కర చేస్తున్న మచ్చ సుధాకర్‌రావు



యాచారం మండల కేంద్రంలలో జాతీయ జెండా ఎగురవేసిన బిజెపి మండల అధ్యక్షుడు తాండ్రు రవీందర్, తదితరులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి



నందిగామలో ఎంపిడివో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



మేడ్చల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సిఐ శివప్రసాద్



మొయినాబాద్ మండల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దినోత్సవాకి పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, టిపిసిసి మెంబర్ శాబాద్ దర్శన్‌లు హాజరైన దృశ్యం



కొత్తూరులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు



కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



గురుకుల పాఠశాలలో జెండావిష్కణ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



.పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి



జాతీయ పతకంను అవిష్కరిస్తున్న అధికారులు,నాయకులు.



ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయజెండా ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

# జిల్లాల వ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జిల్లాలోనే ఆయా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కార్యాలయాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతకాలను ఆవిష్కరించి నిజాం నిరంకుశపాలన నుండి సెప్టెంబర్17న అమరుల త్యాగఫలితంగా విముక్తి పొందిన రోజును గుర్తు చేసుకుకున్నారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత : ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 17 , ప్రభాతవార్త :**
గ్రామీణరోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యతను ఇస్తుందని పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం పరిధిలోని బాకాపూర్ గ్రామానికి ఎస్‌డిఎఫ్ కింద మంజూరీ అయిన రూ. కోటి 5లక్షల నిధులతో గ్రామంనుండి బాకాపూర్ గేట్ వరకు 12వందల మీటర్ల పొడవున నిర్మిస్తున్న బిటిరోడ్డు నిర్మాణపు పనులకు భూమిపూజ చేసి, మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాడని వివరించారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో రూ. 260 కోట్లు రైతులకు రణమాఫీ అయ్యిందని, సాంకేతిక సమస్యలవల్ల రుణాలు మాఫీ కాని మిగతా రైతులకు త్వరలోనే మాఫీ అవుతుందన్నారు. రాష్ట్రంలోనే పరిగి నయోజకవర్గం అభివృద్ధిలో మొదటిస్థానంలో ఉండేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పూడూరు మండలంలో రూ. 2500కోట్లతో నేవీరాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు, దీని ద్వారా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపుతో పాటు నేవీ పాఠశాలలో ఈ ప్రాంతం పిల్లలకు విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు మన నియోజకవర్గం మీదుగా వెళ్లేలా కృషిచేశానని, భూములు కోల్పోయిన రైతులకు భూమికి భూమి ఇచ్చేలా ప్రభుత్వం ముందు ప్రతిపాదనలు ఉంచినట్లు వివరించారు. గ్రామాల్లో ప్రభుత్వ



పూడూరు మండలం బాకాపూర్‌లో బిటిరోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి,నాయకులు తదితరులు

పథకాలను ప్రజల్లోకి వెళ్లేలా పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, డిఈ సుధాకర్, ఏఈ చైతన్యరెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ నరేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం, పి. రఘునాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీవాస్‌రెడ్డి, సోమన్‌గుర్తి శ్రీనివాస్. మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్, మాజీ సర్పంచులు శివయ్య, జుబ్బు రాములు, జిల్లా పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్త, అజీం పటేల్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తిరమలయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, అశోక్‌గౌడ్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే ఆదర్శనీయుడు విశ్వకర్మ భగవాన్ : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** విరాట్ విశ్వకర్మ భగవాన్ ప్రపంచానికే ఆదర్శనీయుడని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం కందనెల్లి సమీపంలో బ్రహ్మంగారి గుట్టపై విశ్వకర్మ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొని మహాయజ్ఞంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సృష్టికి సంబందించిన నైపుణ్యం కలిగికష్టపడి పనిచేసే విశ్వకర్మ సోదరులు ఎంతో గొప్పవారని అన్నారు. వృత్తి పరమైన నైపుణ్యం కలిగి సమాజాభివృద్దికి వారు చేస్తున్న కృషి మరువలేనిదనిఅన్నారు. విశ్వకర్మలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జి. అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్. నారాయన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ధారాసింగ్, మాజీ వైస్ యంపిపి మధులతశ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, సిద్రాలశ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల బీసీ సెల్ ప్రధానకార్యదర్శి ఆనందచారి, ఎస్‌సి సెల్ నాయకులు కిరణ్, యువనాయకులు రుద్రారం పి. మహిపాల్‌రెడ్డి, కోటపల్లి బందెప్ప, జర్నలిస్టు శ్రీనివాసచారి. సంఘం ప్రతినిధులు వడ్ల శ్రీనివాస్ ఎల్ఐసి, గద్దె శ్రీనివాస్‌చారి, వినోద్‌కుమార్ చారి, రవికుమార్ చారి, బాలక్రిష్ణచారి, నరేందర్, గాజీపూర్ సంగమేశ్వర్ బ్రహ్మచారి, పులిందర్‌చారి, రవిందర్ చారి, లక్ష్మన్ చారి, ప్రభాకర్ చారి, కాళప్ప చారీ పాల్గొన్నారు.

## ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు



**యాచారం సెప్టెంబరు17,ప్రభాతార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి అనుబంధ గ్రామమైన భర్ల శివయ్య నగర్ గ్రామంలో శివయ్య గుర్తింపుగా ఏర్పాటు చేసిన సిపిఎం పార్టీ జెండా దిమ్మేపైనా ఆయన మనుమడు బర్ల శ్రీశైలం జెండా ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు సిపిఎం నాయకులు మాట్లాడుతూ.... తెలంగాణలో రజకార్లకు భూస్వాములకు అరాచకాలకు వ్యతిరేకంగా భూమిముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం దేశంలో గొప్ప చరిత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, మండల కార్యదర్శి అలంపల్లి నర్సింహా ,మండల మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బ్రహ్మయ్య, జంగయ్య, చందు నాయక్, మాజీ సర్పంచ్ పెద్దయ్య, సీనియర్ నాయకులు జంగయ్య, రాములు, ఐద్వా మండల కార్యదర్శి మస్కు అరుణ వ్యాకాన రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్ప, పిఎన్‌ఎం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు మల్లేష్ కుమార్, శ్రీరాములు, సత్యం, శాంతి, సత్తమ్మ, సుగుణమ్మ, శారదమ్మ, జంగయ్య, కల్పన, రాములమ్మ, లీలమ్మ, ఐలమ్మ, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్న ప్రభుత్వం

**కొత్తూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**
రాజీవ్‌గాంధీ విగ్రహం ప్రతిష్టపై ప్రజాభిప్రాయాల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కొత్తూర్ మున్సిపల్ వై జంక్షన్ వద్ద బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరయ్యారు. ఆయన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసించారు. అనంతరం అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి, సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించడంపై తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా మొండి వైఖరి అవలంభించిందన్నారు. అందుకు నిరసనగా తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో ప్రభుత్వం విఫలవమైందని ఈ చర్యలు ప్రజా ఆకాంక్షలను దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవి, కౌన్సిలర్లు నరసింహగౌడ్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, సీనియర్ నాయకులు బ్యాగరి యాదయ్య, పెంటనోళ్ల యాదగిరి, జె. శివ, శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుమూర్తి, రాఘవేందర్‌యాదవ్, వి. శ్రీనివాస్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రీ బిటి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



రోడ్డు రీ బీటి పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్ నుంచి చలివేంద్రంపల్లి వరకు ఏర్పాటు చేయనున్న రీ బిటి పనులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయమంలో రీ బీటికి నిధులు మంజూరు చేసినప్పటికి ఆ నిధులు రోడ్డు నిర్మాణానికి సరిపోకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపి వేశారని అన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వార నిధులు మంజురు చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెల్లడంతో వెంటనే స్పందించి రెండు కోట్ల రూపాయలు రోడ్డు నిర్మాణానికి మంజురు చేసినట్లు వారు పెర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిటిసిల సంఘం మూజి మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, సలీం, అంజనేయులు, గోబ్రియనాయక్, జగన మోహన్‌రెడ్డి, భాస్కర్, ఎల్లేశ్వర్, సత్యయ్య, మంగ్య, రాజు, ఆజం, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



.విశ్వకర్మ జయంతిలో పాల్గొన్న విశ్వకర్మ సంఘం నాయకులు

**బొంరాస్‌పేట్, సెప్టెంబర్17,ప్రభాతవార్త :** విశ్వబ్రహ్మణ కులగురువైన విశ్వకర్మ జయంతి వేడుకలను బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల గ్రామంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామీ దేవాలయంలో భజన కార్యక్రమంను విశ్వకర్మ మండల కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూరోహితులు శ్రీనివాస్ చారి, వెంకట్‌రాములుచారి, మోనాచారి, బ్రహ్మాచారి, నాగభూషన్, మహిళాలు, చిన్నారులు తదితరులు పాల్గోన్నారు.

## నిమజ్జనానికి తరలిన ఘననాథులు



పూజల్లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి

**షాబాద్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** వినాయక చవితి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండలంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. విఘ్నాలు తొలగించాలంటూ ప్రజలు, యువకులు మంగళవారం ఘనంగా పూజలు నిర్వహించినంతరం నిమజ్జనానికి తరలివెళ్లారు. ముద్దెంగూడ గ్రామంలో వినాయకుడికి ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి, ఎస్సై నవీన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మ సుదర్శన్, మాజీ ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి, గ్రామస్థులు శివకుమార్‌గుప్తా, చంద్రశేఖర్‌గుప్తా, రాంచంద్రయ్య, శేఖర్, యాదగిరి తదితరులు ఉన్నారు.